క్లుప్తంగా

అన్ని మతాలకు నిలయం భారతదేశం



సిరికొండ: మన దేశం అన్ని మతాలకు నిలయమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశం అన్ని మతాలకు నిలయమని, కానీ మతాలు, కులాల పేరిట బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. నాయకులు రమేష్, దామోదర్, నారాగౌడ్, లింబాద్రి, కిషోర్, అనీస్, బాల్‌రెడ్డి, ఎర్రన్న, రమేష్, రాములు, సాయిలు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే



నిజామాబాద్ రూరల్: కేంద్రంలో మళ్లీ వచ్చేది బీజేపీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. రూరల్ మండలంలోని ఆకుల కొండూర్ గ్రామంలో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాయకులు జగన్, పద్మారెడ్డి, కొండూర్ మధు, అన్వేష్, కిషన్, ముత్యం పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు ఆదివారం వారు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి గ్రామ సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వీడీసీ సభ్యులు వెంకట్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్ మోడల్ పరీక్ష



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీట్, ఎప్‌సెట్ మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ పరీక్ష పత్రాన్ని ఆవిష్కరించారు. సుమారు 800 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రఘురాం తెలిపారు. నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, సంఘ ప్రతినిధులు అంజలి, రంజిత్, నవిన్, శివాజీ, నిత్యశ్రీ,నరేష్, కోటేశ్వర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఎర్తింగ్ సమస్యకు చెక్

- ఎండలకు ఇంకిపోతున్న భూగర్భ జలాలు
- ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్తింగ్‌కు ఇబ్బందులు
- ట్యాంకర్లతో నీటిని పోస్తున్న అధికారులు



నగరంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్‌కు నీరు పోస్తున్న విద్యుత్, మున్సిపల్ సిబ్బంది (ఫైల్)

నిజామాబాద్‌నాగారం: ఎండలు మండుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ఈక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఎర్తింగ్‌కు కచ్చితంగా నీరు పోయాల్సి అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే లో-ఓల్టేజీతో విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీంతో మున్సిపల్‌శాఖ సహకారంతో విద్యుత్ అధికారులు, సిబ్బంది ఎర్తింగ్ 6నెలలకు ఒకసారి..

నగరంలో ఉన్న ప్రతి సబ్‌స్టేషన్‌లో ఎర్తింగ్ కోసం నీరు పట్టిస్తున్నారు. నగరంలో వందల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు కచ్చితంగా 6నెలలకు ఒక్కసారైనా ఎర్తింగ్ వద్ద నీరు పోయాలి. వర్షాకాలం సమస్య రాలేదు. వేసవికాలం కచ్చితంగా నీరు పోయాల్సి ఉంటుంది. ఎర్తింగ్ కోసం నీరు పోయడం ద్వారా లో-ఓల్టేజ్‌సమస్యతో పాటు, విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగకుండా ఉంటుంది.

టౌన్-3 సెక్షన్ పరిధిలోనే..

నగరంలో మూడు ఏడీఈ సబ్ డివిజన్ కార్యాలయల పరిధిలో 9 సెక్షన్ ఆఫీసులున్నాయి. ప్రతి సెక్షన్‌లో ఏఈ, సబ్ ఇంజనీర్, ఫోర్‌మెన్, సీనియర్‌లైన్ ఇన్సుపెక్టర్, లైన్‌ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్‌లు ఉన్నారు. ఆయా సెక్షన్‌ల పరిధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు మున్సిపల్ కార్పొరేటర్‌లు, అధికారుల సహకారంతో ఎర్తింగ్‌కు ట్యాంకర్ ద్వారా నీరు పోయాల్సి ఉంటుంది. ఇప్పటికే టౌన్-3 సెక్షన్‌పరిధిలో ఉద్యోగులు ఆయా ట్రాన్సుఫార్మర్‌లకు ఎర్తింగ్ కోసం నీళ్లు పోస్తున్నారు. మిగతా సెక్షన్‌ల పరిధిలో పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య రాకముందే నగరంలో అవసరం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు నీటిని అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి



రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లాకేంద్రంలో నేడు నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు భారీగా హాజరై, విజయవంతం చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కోరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి సోమవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా సీఎం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈమేరకు పాత కలెక్టరేట్ ప్రాంగణంలో ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభకు రూరల్ నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. సభలో నిజామాబాద్ జిల్లా సమస్యలు, ఐదు గ్యారంటీ స్కీంల అమలుపై సీఎం ప్రసంగిస్తారని పేర్కొన్నారు. తాను తెలంగాణ యూనివర్సిటీతోపాటు రూరల్ నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. వీటితో పాటు నిజామాబాద్ స్మార్ట్ సిటీ, రింగ్‌రోడ్డు పనులు చేపట్టాలని సీఎంకు విన్నవిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, యాదగిరి, నవీన్, ఎల్లన్న, నాయకులు పోలసాని శ్రీనివాస్, వాసుబాబు, మురళి, బాగారెడ్డి, లింగన్న, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ తరలింపులో నిర్లక్ష్యమేల?



ప్రయివేట్ స్థలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



మున్సిపల్ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ కోసం నిర్మించిన పిల్లర్

- ప్రయివేటు స్థలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌కో సిబ్బంది
- తరలించాలని రూ. 2లక్షలకు పైగా డీడీ చెల్లించిన స్థల యజమాని
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సాయినగర్‌లో ఓ వ్యక్తికి చెందిన స్థలంలో కొన్నేళ్ల క్రితం విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని సంబంధిత స్థల యజమాని విన్నవించినా, అధికారులు స్పందించడం లేదు. దీంతో స్థల యజమాని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

దరఖాస్తు చేసినా..

సాయినగర్‌కు చెందిన రాజ్‌కుమార్ తన సొంత స్థలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థలమార్పిడి చేయాలని కోరుతూ గత ఏడాది విద్యుత్‌శాఖ కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకున్నారు. టౌన్ -1 ఏడీఈ పరిధిలోని ఏఈ పర్యవేక్షణ చేసి రూ. 2లక్షల 43వేల 252 డీడీ చెల్లించాలని ఎస్టిమేషన్ వేశారు. దీంతో షిఫ్టింగ్ కోసం రూ. 2లక్షలకు పైగా డీడీ కూడా కట్టాడు. నిబంధనల ప్రకారం డీడీ చెల్లించిన 45 రోజుల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు కదలడం లేదు. అయితే ఈ స్థలం నుంచి మున్సిపల్ స్థలంలోకి మార్చేందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది సహకరించడం లేదని బాధితుడు వాపోతున్నాడు. కేవలం మున్సిపల్ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ కోసం సిమెంట్ పిల్లర్ కట్టారు. కానీ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకెళ్లడం లేదు. ఇప్పటికైనా అధికారులు సమస్యపై దృష్టిసారించి పరిష్కరించాలని బాధితుడు కోరుతున్నారు.

ఆదినాథ స్వామి ఆలయంలో యజ్ఞం

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ఆదినాథ స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం యజ్ఞ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు జెండా కృష్ణపంతులు, పూజారి కోటపల్లి శశికాంత ఆధ్వర్యంలో యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నసేవ, హనుమంతుని సేవ జరిపారు. వీడీసీ సభ్యులు ముస్కు సాయరెడ్డి, బూస గంగారెడ్డి, చెంగల దేవదానం పాల్గొన్నారు.

హనుమాన్ స్వాముల పాదయాత్ర



సిరికొండ: మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారులు ఆదివారం కొండగట్టు అంజన్న క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా భూపతిరెడ్డి గెలిస్తే కొండగట్టుకు పాదయాత్రగా వస్తామని మొక్కుకున్నట్లు మాలధారుడు కాంగ్రెస్ నాయకుడు సాయిరెడ్డి తెలిపారు. మంగళవారం కొండగట్టుకు చేరుకుంటామని తెలిపారు. స్వాములు భూమరెడ్డి, సతీష్, గంగబాపు వెళ్లారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



ధర్పల్లి: మండల కేంద్రంలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కుమ్మరి సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం

ఆధ్యాత్మికం

హొన్నా జీపేట్‌లో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు.

వైభవంగా బోనాల పండుగ



ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలనూ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి, అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఓడి బియ్యం, నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ: నగరంలోని దుబ్బలోగల పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు.

ముగిసిన ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక్‌నగర్ నల్ల హనుమాన్ ఆలయంలో గణపతి, నవగ్రహ, నందీశ్వర పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. గత మూడురోజులుగా ఆలయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ జ్యోషి మధుసుదన్ శర్మ, జ్యోషి వేంకటేష్ శర్మల మంత్రోచ్చరణల మధ్య విగ్రహాల ఊరేగింపు, యాగశాల ప్రవేశం, హోమము, స్థాపిత దేవతా పూజ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.



ముగింపు కార్యక్రమానికిఅర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్, బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్‌లు హాజరయ్యారు. మంగళవారం ఆలయంలో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు కొత్త వేణు తెలిపారు.ఆలయ కమిటి ప్రతినిధులు పడాల భూపతి, ముత్యాల భాస్కర్,పంగెరా శ్రీధర్, ముత్యాల రవి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక స్వామి శాంతి కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని గాయిత్రినగర్ సిద్ధి వినాయక స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సహస్ర కలశపూర్వక మహా కుంభాభిషేకం, వినాయక స్వామి శాంతి కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మచ్చ చంటయ్య ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి నవగ్రహ యంత్ర విగ్రహ స్థిర ప్రతిష్ఠాపన సహస్ర కలశ పూర్వక మహా కుంభాభిషేకం నిర్వహించారు. మచ్చ చంటయ్య మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు స్వామి వారి కృప కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించాలి



నగరంలోని ఐటీఐ కళాశాలలో ఓపెన్‌జిమ్‌లో వ్యాయామం చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్‌నాగారం: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్‌ను ఆదరించాలని నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. నగరంలోని ఐటీఐ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం ఆయన, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాతో కలిసి ప్రచారం చేశారు. మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం మినీ ట్యాంక్‌బండ్(రఘునాథ్‌చెరువు)పై ప్రచారం చేపట్టారు. మేయర్ నీతూ కిరణ్, సిర్ప రాజు, సుజిత్ సింగ్, సదానంద్, గాండ్ల లింగం, ప్రవీణ్, మహేందర్, నీలగిరి రాజు, అనిల్ వాకర్స్ అసోసియేషన్ పృథ్వీరాజ్ దితరులు ఉన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: నగరంలోని 51వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేందర్‌సింగ్ నియమితులయ్యారు. నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నరేందర్‌సింగ్ మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు సంతోష్, రత్నాకర్, సయ్యద్‌ఖైసర్ తదితరులు ఉన్నారు.

నేడు అవిశ్వాస పరీక్ష

ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై సోమవారం అధికారులు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీఈవో గంగా నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తొమ్మిది మంది డైరెక్టర్లు డీసీవో శ్రీనివాసరావుకు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. దీంతో నేడు డీసీవో ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అందించాలి

నిజామాబాద్‌నాగారాం: దివ్యాంగులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని స్నేహ సొసైటీ అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో సొసైటీ 32వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహ సొసైటీ గత 32 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. వీటికి అవార్డులను పొందడం గర్వించదగిన విషయమన్నారు. ప్రభుత్వాలు తాము చేస్తున్న సేవలను గుర్తించి మరిన్ని నిధులను కేటాయించి పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు. గత స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం సొసైటీ ప్రిన్సిపల్ జ్యోతి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,800	వెండి (కిలో)	88,500
22 క్యారెట్స్	70,855	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	50	70
జీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.50
టిల్లు స్క్వేర్(తెలుగు)-1.45, 7.30
మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.35,10.30

స్క్రీన్-2 పారిజాత పర్వం(తెలుగు)-1.30
ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.30,10.30
లవ్ యు శంకర్(హిందీ)-7.40

స్క్రీన్-3 హ్యాపీడేస్(తెలుగు)-10.30 ,4.30, 10.30- టెనెంట్(తెలుగు) -1.40
మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.10,7.25
టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 ,10.25

స్క్రీన్-2 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-1.40
(మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35

బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15

స్క్రీన్-3 తెప్ప సముద్రం(తెలుగు)-1.40
పారిజాత పర్వం(తెలుగు)-4.35
గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)-7.30
మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.35

స్క్రీన్-4 హ్యాపీడేస్(తెలుగు)-1.30
లవ్ యు శంకర్(హిందీ)-4.50
టెనెంట్(తెలుగు)-7.30
మైదాన్(హిందీ)- 9.50

దేవి టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్ హ్యాపీడేస్(తెలుగు)
లలితామహల్ ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్ గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి కవి గాయక సమ్మేళనం



నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి కవి గాయక సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన కవి ఘనపురం దేవేందర్ పాల్గొని, 'పొలికేక' అనే కవితను వినిపించారు. అలాగే కవులు కోయి కోటేశ్వరరావు, భరత్, ఇస్తారి, కస్తూరి ప్రభాకర్, హాథీరామ్ సభావట్ తదితరులు కవిత గానం చేశారు. దాసోజు లలిత, ఆచార్య కాత్యాయని విద్మహే, నాళేశ్వరం శంకరం, చమన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు విచ్చేసిన స్పీకర్




నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ రూరల్: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తొలిసారిగా జిల్లాకు విచ్చేశారు. నగర శివారులోని హైదరాబాద్‌రోడ్డులోగల హోటల్ కృష్ణలో ఆదివారం జరిగిన ఓ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాబోయే వధూవరులను ఆశీర్వాదించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మేయర్ నీతూకిరణ్, నరాల రత్నాకర్, మాజీ కార్పొరేటర్ పృథ్వీ రాజ్ గౌడ్, అడ్వకేట్ దయాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలి రావాలి

నిజామాబాద్ రూరల్: జిల్లాకేంద్రంలో సోమవారం నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి నేడు నామినేషన్ వేస్తున్న సందర్భంగా సీఎం హాజరుకానున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సభ ఏర్పాటు చేశారని, ప్రజలు తరలిరావాలని కోరారు.

శకుంతల దేవికి ఘన నివాళి



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం గణిత ఖగోళ శాస్త్రవేత్త 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్ర పటానికి ఎడ్యుకేషనల్ కమిటీ చైర్మన్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించాలి



వర్ని: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట వచ్చిన బిల్లులను కాజేసిన బీఆర్ఎస్ నేతల నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో శ్రీనివాస్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ లబ్ధిదారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతిని ప్రభుత్వ పరంగా వెలికి తీసి లబ్ధిదారులకు బిల్లులు ఇప్పిస్తామని అన్నారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు, నాయకులు మేక వీర్రాజు, బజ్జ నాయక్, కూనిపూర్ రాజిరెడ్డి, విండో డైరెక్టర్ పైడిమల్ శంకర్, మోహిన్, గంగప్ప, హర్షవర్ధన్, రాంబాబు పాల్గొన్నారు.